విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

H REDDY
Reddy

హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 207 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/-

ఆర్కే నగర్ చర్చిలో ప్రజా స్వేచ్ఛ పత్రిక క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ..

సంపూర్ణ సు
నా కృప
నీకు చాలును
2కొరింథీ

ప్రజాస్వచ్చా ఎల్బీనగర్..

ఆర్కే నగర్ చర్చిలో శాంతి సంపూర్ణ సువార్త సంఘం ఆధ్వర్యంలో ప్రజా స్వేచ్ఛ పత్రికను పాస్టర్ అమ్మ మరియు పాస్టర్ ఘనంగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ ప్రజా స్వేచ్ఛ పత్రిక ఎల్లప్పుడూ ప్రజల తరపు ఉంటూ నిర్భయంగా వార్తలు రాయాలని అంతే కాకుండా బడుగు బలహీనత వర్గాలకు సంబంధించిన సమస్య వార్తలను ఎల్లప్పుడూ అధికారుల దృష్టికి ప్రజా స్వేచ్ఛ పత్రిక తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది.. దీనికి ప్రజా స్వేచ్ఛ (ఎడిటర్) తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి మాట్లాడుతూ పాస్టర్ గారి చెప్పిన విధంగా మా పత్రిక ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పై పోరాడుతూ బడుగు బలహీనత వర్గాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అంతే కాకుండా న్యాయం కోసం పోరాడుతూ మా పత్రిక వార్తలు రాస్తుందని ప్రజా స్వేచ్ఛ ఎడిటర్ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఈ సందర్భంగా చెప్పడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఆర్కే నగర్ పాస్టర్. మరియు తరిగొప్పుల అమరేందర్, తరిగొప్పుల మహేందర్ మరియు పాస్టర్ అమ్మ , శాంతి సంపూర్ణ సువార్త సంఘం సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

నా కుమారుడికి ఉరిశిక్ష విధించినా అభ్యంతరం లేదు

సంజయ్ రాయ్ తల్లి

కోల్‌కతా :
తన కుమారుడికి ఉరిశిక్ష విధించాలని కోర్టు నిర్ణయిస్తే అభ్యంతరం లేదని నిందితుడు సంజయ్ రాయ్ తల్లి ఆదివారం తెలిపారు. కోల్‌కతా అభయ కేసులో సివిక్ పోలీస్ వాలంటరీ సంజరు రారుని దోషిగా నిర్ధారిస్తూ సిల్దా కోర్టు శనివారం తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. శిక్ష వివరాలను సోమవారం వెల్లడించనుంది. ఈ తీర్పుపై సంజయ్ రాయ్ తల్లి మాలతీరారు (70) స్పందించారు. ముందు మీడియాతో మాట్లాడేందుకు కొద్దిగా సంకోచించారు. ఒక మహిళగా, ముగ్గురు కుమార్తెల తల్లిగా బాధితురాలి తల్లి ఆవేదన, బాధ తనకు తెలుసునని అన్నారు. హత్యాచారానికి గురైన ట్రైనీ వైద్యురాలు కూడా తన కుమార్తెలాంటిదేనని అన్నారు.అతని నేరం రుజువైనందున కోర్టు అతనిని ఉరితీయాలని నిర్ణయించినా ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. తల్లిగా ఒంటరిగా ఏడుస్తానని, కానీ, తలరాతను అంగీకరించాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు విచారణ సమయంలో కాని, లాకప్‌లో కాని సంజరు రారుని కలిశారా అని మీడియా ప్రశ్నించ లేదని, ఎందుకు కలవాలని సమాధానమిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో మనుభాకర్ అమ్మమ్మ, మేనమామ మృతి



చండీగఢ్
భారత షూటింగ్ సంచలనం మను భాకర్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మనుభాకర్ అమ్మమ్మ, మేనమామ మృతి చెందారు. చారి? దాద్రిలోని మహేంద్రగఢ్ బైపాస్ రోడ్డులో మనుభాకర్ బంధువులు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఒక కారు ఢకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ వెంటనే అక్కడి నుంచి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. గత ఏడాది జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ రెండు పతకాలు సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత అథ్లెట్‌గా మనుభాకర్ రికార్డు సృష్టించింది. ఇటీవలే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ప్రతిష్టాత్మక మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్నను మను భాకర్ అందుకుంది.

21, 27తేదీల్లో యూజీసీ నెట్ పరీక్ష..

- అడ్మిట్ కార్డులు విడుదల

న్యూఢిల్లీ:
యూజీసీ -నెట్ డిసెంబర్ 2024 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయి. మొత్తం 85 సబ్జెక్టులకు జనవరి 3 నుంచి 16 వరకు ఆన్‌లైన్‌లో (సీబీటీ) ఈ పరీక్షలు పూర్తి కావాల్సి ఉండగా.. పండుగ నేపథ్యంలో జనవరి 15న జరగాల్సిన పరీక్షను జనవరి 21, 27 తేదీలకు రీషెడ్యూల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ రెండు రోజుల్లో జరగనున్న పరీక్షల అడ్మిట్ కార్డులను ఎన్టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేసి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

అడ్మిట్ కార్డుల కోసం ..

అడ్మిట్ కార్డులపై అభ్యర్థి ఫొటో, బార్‌కోడ్, క్యూఆర్ కోడ్‌ను చెక్ చేసుకోవాలని యూజీసీ సూచించింది. వీటిలో ఏది లేకపోయినా మరోసారి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే అభ్యర్థులు 011-40759000 నంబర్ లేదా ugcnet@nta.ac.in ద్వారా సంప్రదించవచ్చు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు ఉపయోగపడే ఈ పరీక్ష కోసం డిసెంబర్ 11వరకు దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే.

నైజీరియాలో పేలిన పెట్రోల్ ట్యాంకర్

అబూజ
ఉత్తర మధ్య నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలి దాదాపు 70మంది మరణించినట్టు అధికారులు శనివారం ధ్రువీకరించారు. నైజర్ రాష్ట్రంలోని సులేజా ప్రాంతంలో కొంతమంది జనరేటర్ ఉపయోగించి ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి పెట్రోల్ పంపు చేస్తున్న క్రమంలో ఈ పేలుడు జరిగింది. పెట్రోల్‌ను పంపు చేస్తున్న సిబ్బందితో పాటు చుట్టుపక్కల పదుల మీటర్ల దూరంలో ఉన్నవారు కూడా మరణించినట్టు నైజీరియా అత్యవసర ప్రతిస్పందన ఏజెన్సీ వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. ఆఫ్రికా ఖండంలోనే అత్యంత జనాభా కలిగిన నైజీరియాలో సరుకు రవాణాకు సమర్థవంతమైన రైల్వే వ్యవస్థ లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. గతేడాది సెప్టెంబర్‌లో నైజర్ రాష్ట్రంలో పెట్రోల్ ట్యాంకర్, ట్రక్కు ఢకొనడం వల్ల దాదాపు 48మంది మృతిచెందారు. నైజీరియా ఫెడరల్ రోడ్ సేఫ్టీ లెక్కల ప్రకారం, 2020లో 1531 పెట్రోల్ ట్యాంకర్ ప్రమాదాలు సంభవించాయి. ఈ ప్రమాదాల్లో 535 మంది మరణించారు, 1142 మంది గాయపడ్డారు.

ముగిసిన సింగపూర్ పర్యటన

-దావోస్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి బృందం
-నేటి నుంచి వరల్డ్ ఎకనామిక్స్ ఫోరమ్
- భారీ పెట్టుబడులే లక్ష్యంగా ప్రణాళికలు

హైదరాబాద్
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. అక్కడ నుంచి ఆదివారం రాత్రి సీఎంతో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు దావోస్‌కు బయల్దేరి సోమవారం చేరుకున్నారు. సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం ఈ వేదికపై వివరించనున్నారు. గతంలో రూ.40 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన నేపథ్యంలో, ఈసారి మరిన్ని ఎక్కువ పెట్టుబడులు తీసుకురావాలనే యోచనలో ఉన్నారు. హైదరాబాద్‌ను ఫ్యూచర్ సిటీగా ఫోకస్ చేయడంతో పాటు కొత్తగా తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని సదస్సులో వివరించనున్నారు. సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో సీఎం బృందం దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది.

విజయవంతమైన సింగపూర్ పర్యటన
ఈ నెల 17 నుంచి 19 వరకు సింగపూర్లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది. వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చలు జరిపింది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్క్ ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

అర్హులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

హైదరాబాద్
'భూమి లేని ఉపాధి కూలీలకు భరోసా కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉపాధీ కూలీలకు రెండు దఫాల్లో ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సహాయం అందివ్వబోతున్నది. దేశానికే ఆదర్శంగా నిలవబోతున్నది. యావత్ దేశం ఈ స్కీం పట్ల ఆసక్తి చూపుతుండగా..తెలంగాణలోని కొన్ని రాజకీయ శక్తులు ఈ పథకంపై తప్పుడు గణాంకాలతో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయి. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు కూలీలకు ఏకాన ఇవ్వని నేతలు ఇప్పుడు వారిపై కపట ప్రేమ నటిస్తున్నారు. రూ. 500 కోట్ల ఆస్తులున్న వారికి సైతం రైతు బంధు ఇచ్చి..రెక్కల కష్టం తప్ప ఎలాంటి ఆస్తి పాస్తులు లేని కూలీలను పట్టించుకోలేదు. ఇప్పుడు కూలీలకు ఆర్థిక చేయూతనందిస్తుంటే చూసి ఓర్వలేక అక్కసు వెళ్లగక్కుతున్నారు' అని మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కుటుంబం యూనిట్‌గా అమలవుతున్న నేపథ్యంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సైతం అదే నిబంధన వర్తిస్తోందని తెలిపారు. ఎమ్‌జీనరేగా పోర్టల్ అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణలో 48,13,966 జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలున్నాయనీ, అందులో 22.64 లక్షల కుటుంబాలు కనీసం ఒక్క రోజు కూడా ఉపాధి పనుల్లో పాల్గొనలేదని తెలిపారు. కేవలం జాబ్ కార్డు కలిగి ఉన్నంత మాత్రాన ఉపాధి కూలీగా పరిగణించలేమని స్పష్టం చేశారు. ఉపాధి హామీ చట్టం ద్వారా జీవనోపాధి పొందితేనే ఉపాధి కూలీగా పరిగణిస్తామని తెలిపారు. సుమారు 17.26 లక్షల వరకు కుటుంబాలే 20 రోజుల పనిని పూర్తి చేసుకున్నాయనీ, అందులో 11 లక్షల కు పైగా కుటుంబాలకు సొంత భూమి ఉండటంతో రైతు భరోసా లబ్ధిదారులుగా ఉన్నారని వివరించారు. ఎలాంటి భూమి లేని 6 లక్షలకు పైగా ఉపాధి కూలీ కుటుంబాలుంటాయన్న అంచనాతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాజకీయ పక్షపాతంతో వ్యవహరించకుండా గ్రామ సభల్లోనే, ప్రజల సమక్షంలోనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

నాపై సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై నో కామెంట్
- పేదల ఇండ్లను కూలిస్తే ఊరుకోబోం.. కొట్లాటకు సిద్ధం : ఎంపీ ఈటల

-హైదరాబాద్
తమ పార్టీ ఎదుగుదలను అడ్డుకోవాలని చూస్తున్నవారే తనపై సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి అంశంపై తాను ఎలాంటి కామెంట్ చేయబోనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పేదల ఇండ్లను కూలుస్తుంటే చూస్తూ ఊరుకోబోమనీ, కొట్లాటకు తాము కూడా సిద్ధమేనని ప్రకటించారు. అత్యంత అవినీతి, అసమర్థ, మంత్రుల మధ్య సమన్వయం లేని ప్రభుత్వం రేవంత్‌రెడ్డి సర్కారేనని విమర్శించారు. ప్రతి బిల్లు చెల్లింపులోనూ 7 నుంచి 10 శాతం వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొన్ని రోజులు హైడ్రా పేరిట, మరికొన్ని రోజులు మూసీ పేరిట పేదల ఇండ్లను కూల్చిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద, అతిపురాతనమైన స్లమ్ బాలాజీనగర్, జవహర్‌నగర్ ప్రాంతమనీ, ఆ ప్రాంతంలో రాష్ట్ర ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా వలస వచ్చిన ఎంతోమంది కూలీలు, పేదలు నివసిస్తున్నారని తెలిపారు.

ప్రజలు కబ్జా చేసుకుని ఇండ్లు కట్టుకోలేదనీ, డబ్బులు పెట్టి కొని కట్టుకున్నారని చెప్పారు. బ్రిటీష్ కాలంలో ఈ భూమిని సైనికులకు కేటాయించారన్నారు. ఆ భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి హక్కు లేదనీ, కేర్ టేకింగ్ మాత్రమే చేపట్టాలని 1951లోనే స్పష్టంచేశారని తెలిపారు. సైనికులు కొందరు ఆ భూమిని అమ్ముకుంటే వారి నుంచి పేదలు కొనుక్కున్నారని చెప్పారు. గతంలోనూ కాంగ్రెస్ మంత్రి కమఠం రాంరెడ్డి ఆ ప్రాంతంలో ఇండ్లను కూల్చాలని మిషన్లను పంపారనీ, ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూల్చివేతలు చేయిస్తున్నారని విమర్శించారు.

హైదరాబాద్ లో భారీ ఐటీ పార్క్

(మొదటి తరువాయి)

ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందంతో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కంపెనీ నిర్ణయం తీసుకుంది. 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయ పడ్డారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలు ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. కంపెనీ ఇండియా ట్రస్ట్ మేనేజ్‌మెంట్ సీఈవో గౌరీశంకర్ నాగభూషణం మాట్లాడుతూ రేవంత్ సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిర వృద్ధి చెందుతోందనీ, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ టెక్ పార్క్ (ఐటీపీహెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలో అందుబాటులోకి రానుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రైతు భరోసా

(మొదటి తరువాయి)

ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరి చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ. 12 వేలు అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, లబ్దిదారులను గ్రామ సభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారని, ఎలాంటి అపోహలు, అనుమానాలు చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటారని, గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారన్నారు. లిస్ట్‌లో పేర్లు రానివారికి అక్కడే సమస్య పరిష్కరిస్తారని క్లారిటీ ఇచ్చారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మండలంలో ఉన్న చెరువులు అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టామన్నారు. మండలంలో టూరిజం అభివృద్ధితో స్థానిక ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ట్రంప్ ప్రమాణస్వీకార వేళ హోరెత్తిన నిరసనలు

(మొదటి తరువాయి)

ప్రజలు భారీ ప్రదర్శన నిర్వహించారు. 'ట్రాన్స్ లైవ్స్ మ్యాటర్', 'స్టాండప్%ొ%ఫైట్ బ్యాక్', ట్రస్ట్ బ్లాక్ ఉమెన్', 'ఉరు కాంట్ బి సైలెంట్' అంటూ వారంతా నినాదాలు చేశారు. 'సఖి ఫర్ సౌత్ ఆసియా సర్వైవర్స్' సహా పలు స్వచ్ఛంద సంస్థలు పీపుల్స్ మార్చ్ పేరిట నిరసన చేపట్టాయి. పీపుల్స్ మార్చ్‌ని గతంలో ఉమెన్స్ మార్చ్ అని పిలిచే వారు. 2017 నుంచి ప్రతి సంవత్సరం ఇది జరుగుతోంది. ట్రంప్ వ్యతిరేక పోస్టర్లు, బ్యానర్లను ప్రదర్శించిన నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టెస్లా యజమాని ఎలన్ మస్క్ సహా ట్రంప్ సన్నిహిత మద్దతుదారులను కూడా వారు వదిలిపెట్టలేదు. 2017 జనవరిలో ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు సైతం వీరు ఇదే రకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు.

నగరంలోని మూడు వేర్వేరు పార్కుల నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శనలు లింకన్ మెమోరియల్ సమీపాన కలిసిపోయాయి. 'ఫాసిజానికి తలవంచబోమని సమాజానికి చాటిచెప్పేందుకే భారీ ప్రదర్శన చేపట్టాం' అని పీపుల్స్ మార్చ్ తెలిపింది. ప్రమాణస్వీకారానికి ముందు అనేక కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ట్రంప్ ఇప్పటికే వాషింగ్టన్ చేరుకున్నారు. అదే సమయంలో నిరసన ప్రదర్శనలు జరగడం గమనార్హం. అబార్షన్ యక్షన్ నౌ, టైమ్ టు యాక్ట్, సిస్టర్‌సాంగ్, ఉమెన్స్ మార్చ్, పాప్యులర్ డెమొక్రసీ ఇన్ యాక్షన్, హ్యారియట్స్ వైల్డెస్ట్ డ్రీమ్స్, ది ఫెమినిస్ట్ ఫ్రంట్ నౌ, ప్లాన్డ్ పేరెంట్‌హుడ్, ది నేషనల్ ఉమెన్స్ లా సెంటర్ యాక్షన్ ఫండ్, సియర్రా క్లబ్, ఫ్రంట్‌లైన్ వంటి స్వచ్ఛంద సంస్థలు ఈ ప్రదర్శనలో భాగస్వాములయ్యాయి. న్యూయార్క్, సియాటెల్, చికాగో వంటి ఇతర నగరాలలో కూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి. తాము మహిళలు, సమానత్వం, ఇమ్మిగ్రేషన్‌కు మద్దతుగా వచ్చామని బ్రిట్టానీ మార్టినెస్ అనే యువతి చెప్పారు. ట్రంప్ విధానాలు, విలువలపై నిరసనకారులు మండిపడ్డారు.

రుణమాఫీ కాలే.. రైతుభరోసా రాలే

(మొదటి తరువాయి)

శాపంగా మారాయని పేర్కొన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందనీ, వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలే అందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. 24 గంటలు గడవకముందే రుణభారంతో ఆదిలాబాద్‌లో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని అన్నారు. "కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షోభంలోకి నెట్టారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగి పోతున్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పుల పాలవుతున్నారు. వడ్డీలు, అసలు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేననీ, వాటికి సీఎం రేవంతే బాధ్యత వహించాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా అందరికీ రుణమాఫీ, రైతు భరోసా, అన్ని పంటలకు రూ. 500 బోనస్ అమలు చేసే దాకా నిలదీస్తూనే ఉంటామని పేర్కొన్నారు. రుణమాఫీ కాలేదనీ, రైతు భరోసా రాలేదని ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల జారీలో కోతలు పెట్టబోమని ప్రభుత్వం ప్రకటించడాన్ని ఆయన స్వాగతించారు. అయితే అది ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలో అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్కార్ రేషన్ కార్డుల విషయంలో తప్పిదాలకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇండ్లు

(మొదటి తరువాయి)

లక్ష్యమన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ (2025) క్యాలండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని సూచించారు. పేదలకు ఇండ్లు నిర్మించే గృహనిర్మాణ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ%ొ%ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకున్నదని తెలిపారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా గృహ నిర్మాణ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వ రవీందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకటరామిరెడ్డి, సీనియర్ నేత కంది రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది

(మొదటి తరువాయి)

చాలా ప్రత్యేక మైనదని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి, పటిష్టం చేస్తోందని పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని అన్నారు. యువత స్టార్టప్ సంస్థల వైపు ఆకర్షితులవుతున్నారని, దీనివల్ల స్టార్టప్ ఇండియా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. సమాజంలోని పరిస్థితులు మారుతున్నాయని, దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని అన్నారు. దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిందన్నారు.

కుంభమేళాలో అగ్ని ప్రమాదం

(మొదటి తరువాయి)

పేలడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. తాత్కాలిక టెంట్లకు మంటలు అంటుకున్నాయని, మరింత వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి వుందని అన్నారు. అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలికి చేరుకున్నాయని, మంటలను అదుపు తెచ్చేందుకు యత్నిస్తున్నాయని అన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు తెలిపారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో 719 మంది అభ్యర్థులు

(మొదటి తరువాయి)

గడువు తరువాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. పరిశీలన అనంతరం 477 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా, ఇద్దరు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రుల కుమారులైన బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడుతున్నారు. అయితే ఈ స్థానం నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గరిష్ఠంగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు. మరోవైపు పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా 5 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఒకే దశలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

సంపాదకీయం

అస్థిరతకూ అశాంతికి అసలు కారణమెవరు?

మాటిమాటికీ ఎన్నికలతో అభివృద్ధికి ఆటంకం అనీ అస్థిరత్వం అనీ ప్రధాని మోడీ, ఆయన వత్తాసుదారులు అదే పనిగా చెబుతున్నారు. పార్లమెంటులో నిబంధనలకు విరుద్ధంగా జమిలి బిల్లు ప్రవేశ పెట్టి బలం లేదని తెలుసు గనక వాయిదా వేసుకున్నారు. ఇందుకు సంబంధించిన భిన్న వాదోపవాదాలు ఒకటైతే అసలు ఈ హడావుడి చేసిన బిజెపి వారి గతం ఎట్టిదనే ప్రశ్న చాలా ఆసక్తి కలిగిస్తుంది. గత ముప్పై ఏళ్లలో అత్యధికంగా అస్థిరత్వంతో, అశాంతితో ఆటంకాలు కలిగించిన వారు ఎవరంటే వేలు బిజెపి వైపే చూపిస్తుంది. ఉంటే తాముండాలి. లేకుంటే మరొకరిని ఉండనివ్వకూడదనేది వారి రాజకీయ తాత్వికత. ఇక అధికారం కోసం మతతత్వం ప్రకోపింపచేయడం వారి సైద్ధాంతిక తాత్వికత. ఇందుకు ఉదాహరణలు లెక్కలేనన్ని. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు 1959లో కేరళ నంబూద్రిపాద్ ప్రభుత్వంతో మొదలెట్టి ఇష్టం లేని సర్కార్లను వరుసగా కూలదోసిన మాట నిజమే. కానీ ఈ విషయంలో బిజెపి రికార్డు మరో విధంగా హానికరమైందని గుర్తించవలసి వుంది.

స్వార్థం కోసం చిచ్చు

కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే తమ లక్ష్యమైనట్టు మాట్లాడే బిజెపి దాని పూర్వ రూపమైన జనసంఘం తాము లేని చోట్ల మరెవరూ వుండకూడదనే వైఖరినే అనుసరించాయి. ప్రతిపక్ష సంఘటన ప్రభుత్వాలు ఏర్పడిన చోట్ల కూడా తగవులతో మత కలహాలతో చిచ్చు పెట్టి పడగొట్టారు. 1967లో మొదటిసారి వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడగా బెంగాల్‌లోనూ కేరళలోనూ సిపిఎం నాయకత్వం వున్న చోట్ల తప్ప మిగిలిన చోట్ల ఇలాంటి సర్కార్లు ఏర్పడ్డాయి. అవేవీ పూర్తికాలం నిలిచింది లేదు. జనసంఘం నాయకులు రకరకాల పేచీలతో అస్థిరత్వం పాలు చేశారు. ఇక వామపక్ష సర్కార్లను కేంద్ర కాంగ్రెస్ రద్దు చేస్తూ వచ్చింది. ఈ నేపథ్యం చివరకు 1975లో ఇందిరా గాంధీ ఎమర్జన్సీ విధింపుతో పరాకాష్టకు చేరింది. దానికి తక్షణ ప్రత్యామ్నాయంగా జనతా పార్టీ ఏర్పడి అధికారంలోకి వచ్చింది. జనతా పార్టీలో జనసంఘం వున్నా ప్రజాస్వామ్య పరిరక్షణ కోణంలో సిపిఎం కూడా మద్దతునిచ్చింది. అయితే పూర్తి మెజార్టీతో జనతా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆరెస్సెస్ తరహా మత రాజకీయాలను పాఠ్య పుస్తకాలలో జొప్పించడమనే ఎజెండాతో వివాదం ప్రారంభమైంది. ఈ క్రమంలో చివరకు ఆరెస్సెస్ ద్వంద్వ సభ్యత్వం వదులుకోవడానికి వాజ్‌పేయి, అద్వానీల నాయకత్వంలో జనసంఘ్ వర్గం నిరాకరించడం వల్ల ఆ ప్రభుత్వం పడిపోయే స్థితి వచ్చింది. ఆ సమయంలో చరణ్‌సింగ్‌ను బలపర్చి జనతా పార్టీ చీలికకు కారకులైనారు. రాష్ట్రాలలోనైతే అన్ని చోట్లా ఈ ఇద్దరి తరపు నాయకులే చీలికలు తెచ్చి సగం సగం చొప్పున ముఖ్యమంత్రి పదవులు చేజిక్కించుకున్నారు. తర్వాత జనసంఘం వర్గం ఆయననూ వెన్నుపోటు పొడిచింది.

ఎన్టీఆర్, చంద్రబాబు తేడా

1980లో ఇందిరా గాంధీ తిరిగి అధికారంలోకి రాగలిగారు. వచ్చీ రాగానే ఆమె రాష్ట్రాలలో జనతా ప్రభుత్వాలను రద్దు చేసి ఎన్నికలకు వెళ్లి విజయం సాధించారు. 80వ దశకం పొడుగునా బిజెపి లేకుండా కాంగ్రెస్ వ్యతిరేక కూటమి ఏర్పడాలన్నదే వామపక్షాల విధానంగా వుండేది. టిడిపి వ్యవస్థాపకుడు, ఎ.పి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వంటి వారు అందరూ కలసి వుండా లన్నా వామపక్షాలు విడిగానే వుంటూ వచ్చాయి. 1986లో రాజీవ్ గాంధీపై వి.పి సింగ్ తిరుగుబాటు తర్వాత మరోసారి జనతా తరహా ప్రయోగం జరగకుండా అడ్డుకోగలిగాయి. నేషనల్ ఫ్రంట్‌లోనూ బిజెపికి చోటు లభించలేదు. కాంగ్రెస్ ఓటమితో వి.పి సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు తమకు స్తానం లభించకపోవడం బిజెపికి మింగుడు పడలేదు. ఆయన మండల్ నివేదికను ఆమోదించడం అసలే నచ్చలేదు. దాంతో మండల్‌కు వ్యతిరేకంగా కమండల్ అంటూ అద్వానీ రథయాత్ర ప్రారంభించారు. ఆ అంశంపైనే ఆ ప్రభుత్వాన్ని పడగొట్టారు కూడా. వి.పి సింగ్ తర్వాత కాలంలో వాజ్‌పేయి ఏ మాత్రం బలం లేకున్నా సర్కారు ఏర్పాటు సంకేతాలిచ్చారు. తలుపులు తెరుచుకుని కూర్చున్నామన్నారు. కానీ ఎవరూ కలవలేదు. అలా రెండోసారి కేంద్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని వారే అస్థిరత్వం పాలు చేశారు. పి.వి నరసింహారావు హయాంలో దాగుడు మూతలాడుతూ బాబ్రీ మసీదును కూలదోసి ప్రపంచ వ్యాపితంగా నిరసనకు కారణమైనారు. ఆ సమయంలో వారి ఆధ్వర్యంలోని నాలుగు రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడం అనివార్యమైంది. మసీదు కూల్చివేత ఘటనల తర్వాత ఎన్టీఆర్ 1994లో బిజెపితో పొత్తుకు నిరాకరించారు. ఎన్టీఆర్‌పై తిరుగుబాటు చేసిన చంద్రబాబు నాయుడు నిలదొక్కుకునే వరకూ 1996 ఎన్నికల వరకూ వామపక్షాలతో లౌకిక పార్టీలతో వున్నారు. తర్వాత మాత్రం మారిపోయారు.

వాజ్‌పేయి ప్రహసనం

1996లో కాంగ్రెస్ బయటి నుంచి ఇచ్చే మద్దతుతో ఈ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయగల స్థితి వున్నా%ొ%అధికారం కోసం ఆరాటంలో వాజ్‌పేయి ఏ మాత్రం మెజార్టీ లేకుండా కేవలం 160 సీట్లతో 1996లో సర్కారు ఏర్పాటు చేసి 13 రోజులలో అవమానకరంగా దిగిపోయారు. తర్వాత ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని సహించలేక రెండేళ్లలోనే కాంగ్రెస్‌తో కలసి కూలదోశారు. 1998లో వచ్చిన వాజ్‌పేయి ప్రభుత్వం చంద్రబాబు మద్దతు వల్ల 13 నెలలు నడిచినా బలం లేక కూలిపోయింది. ఇంత రాజకీయ అస్థిరత్వం, అశాంతి ఎవరిది మరి? కానీ ఆ కాలంలోనూ రాజ్యాంగాన్ని తిరగదోడేందుకు జస్టిస్ వెంకట్రామయ్య కమిషన్ వేసి విఫలయత్నం చేశారు. అధ్యక్ష తరహా పాలన మెరుగైందని అద్వానీ బాహాటంగా మాట్లాడారు. కార్గిల్ నేపథ్యంలో వాజ్‌పేయి 1999లో మూడోసారి కాస్త స్పష్టమైన ఆధిక్యతతో వచ్చినా ఆ కాలంలోనే గుజరాత్ మారణకాండతో సహా అనేక దారుణాలు జరిగాయి. తెహల్కా టేపుల వంటివి వచ్చాయి. తాముగా ఏడాది ముందే ఎన్నికలకు వెళ్లి భంగపడ్డారు. ఈ అస్థిరత్వమంతా ఎవరి పుణ్యం?

ముందస్తు నేత మోడీ

ఇక ఇప్పుడు జమిలి సామ్రాట్ నరేంద్ర మోడీ కార్యభూమి గుజరాత్ కథ చూద్దాం. వాజ్‌పేయి హయాంలోనే అక్కడ 1995లో కేశూభారు పటేల్ ముఖ్యమంత్రి కాగా మోడీ ఆరెస్సెస్ తరపున ప్రతినిధి. కేశూభారుతో శంకర్ సింగ్ వాఘేలా విబేధించడంతో ఆ ప్రభుత్వం ప్రతిష్టంభనలో పడిన పరిస్థితిని తాను ఉపయోగించుకున్నారు.

కార్చిచ్చు

కాలిఫోర్నియా గాలిలో బలంగా వ్యాపిస్తోన్న ఘాటైన కవురు వాసన. అంతులేని కార్చిచ్చుల వల్ల పెరుగుతున్న ఆందోళన%ొ% కేవలం క్షణికమైన విపత్తు కాదు. భవిష్యత్‌ను కలవరపెట్టే అంశం. కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో ప్రకృతి దృశ్యం మండుతున్న నారింజ, బూడిద రంగులతో కూడిన భయంకరమైన వస్త్రం కప్పినట్లుగా కనిపిస్తోంది. ఇళ్లు పొగమంచు శిథిలాలుగా మారాయి. పర్యావరణం నాశనమైంది. ఆర్థిక నష్టం, నిరాశ్రయ కుటుంబాల భావోద్వేగం వారి జీవితాలను మార్చలేనంతగా కమ్మేసింది. గత కొన్ని దశాబ్దాలుగా కార్చిచ్చులు, భూకంపాలు వంటి విపత్తులకు మానవులు కూడా సమాన బాధ్యులే. లాస్ ఏంజెల్స్‌లో రగిలిన కార్చిచ్చు%ొ% చెట్టు పుట్టను కబళించడమే కాదు, ఈ ప్రాంతంలోని అత్యంత ఖరీదైన ఇళ్లను బూడిద కుప్పలుగా మార్చింది. 16 మంది మృతి చెందగా, 70 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ కార్చిచ్చు మానవ ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని, వ్యాధి నిరోధక శక్తిపై దాడి చేయడమే కాకుండా శ్వాస సంబంధ వ్యాధులను, ఇన్ఫెక్షన్లను వ్యాప్తి చేస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో సంభవించిన కార్చిచ్చు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. శాస్త్రవేత్తలను సైతం నిర్ఘాంతపరుస్తోంది. మంటలు ఇంత వేగంగా వ్యాపించడం మునుపెన్నడూ చూడలేదని, వాతావరణ పరిస్థితులే దీనికి కారణమని అగ్నిమాపకాధికారులు చెబుతున్నారు. మానవ తప్పిదాల వల్ల మున్ముందు ఇలాంటి విపత్తుల ముప్పు మరింత పెరుగుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఈ కార్చిచ్చు ఒక్క అమెరికాకే పరిమితమైంది కాదు. నేడు ప్రపంచమంతా ఈ ముప్పు ముంగిట వుంది' అని తేల్చి చెబుతున్నారు. భారత్‌లోనూ కార్చిచ్చుల బెడద క్రమంగా పెరుగుతోంది. హిమాలయాల జీవవైవిధ్యానికి అడవీ మంటలు ముప్పుగా పరిణమిస్తాయని ఆందోళన చెందుతోంది. ఉత్తర భారతంలోని అడవుల్లో ఇటీవల పెరుగుతున్న అగ్నిప్రమాదాలే దీనికి కారణం. 36 శాతం మేరకు అడవులు దావాలనాల బారిన పడుతున్నాయి. చిత్తడి ప్రాంతాల్లోనూ వాటి విజృంభణ సర్వసాధారణమైంది. ఈ ఏడాది తొలిరోజునే కులులోని తాండి గ్రామాన్ని భీకర అగ్నిప్రమాదం బూడిద కుప్పగా మార్చింది. ఈ దృశ్యానికి చలించిన సిమ్లాకు చెందిన యువ రచయిత సౌరభ్ చౌహాన్%ొ% 'నిశ్శబ్దం తన గీతాన్ని అల్లిన కొండల దగ్గర/ క్రూరమైన మంట మసకబారింది/ శీతాకాలపు పట్టులో, అక్కడ మంచు పట్టుకుంటుంది/ కలలు కాలిపోయాయి, హృదయాలు చల్లగా మారాయి/ అగ్ని గర్జించింది, దాని నాలుక దయలేనిది/ ఏ ఆశను వదలని మృగం/ ఇళ్లు కూలిపోయాయి, రాయి నుండి ధూళి వరకు/ మండుతున్న గాలులకు జ్ఞాపకాలు కోల్పోయాయి' అంటాడు భావోద్వేగంతో. ముఖ్యంగా పర్యావరణ మార్పుల వల్ల సంభవించే వేడి, పొడి వాతావరణ పరిస్థితులే కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందడానికి కారణమౌతుంది. దీనివల్ల ఆ ప్రాంత జీవవైవిధ్యం దెబ్బతింటోంది. మొక్కలతోపాటు జంతుజాలానికి, సూక్ష్మజీవులు, క్రిమికీటకాలు, ఉభయచరాలు, సరీసృప జాతుల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. గడ్డి, ఇతర మొక్క జాతులు కాలిపోతున్నాయి. మరోవైపు మనుషుల ఆరోగ్యంపైనా కార్చిచ్చు తీవ్ర ప్రభావం చూపుతోంది. దట్టమైన పొగ అస్థిరమైన కర్బన సమ్మేళనాలు, ఓజోన్, విష వాయువులు, సూక్ష్మజీవులు కలిసి వుంటాయి. ఇవి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పాటు ఆస్తమాను కలిగించవచ్చని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. పొడి నేలల్లో ఉండే కోక్సిడియోయిడ్స్ ఇమ్మిటిస్, కోక్సిడియోయిడ్స్ పోసాడాసి వంటి బ్యాక్టీరియా%ొ% దుమ్ము, పొగతో మనుషుల్లోకి చొరబడతాయి. ఇవి జ్వరం, ఫ్లూ, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కలిగిస్తాయని కాలిఫోర్నియాలో వైల్డ్‌ల్యాండ్ అగ్నిమాపక సిబ్బందిపై జరిపిన ఓ అధ్యయనం వెల్లడించింది. ఈ కార్చిచ్చులను నిలువరించాలంటే పర్యావరణ మార్పులకు కారణమౌతోన్న శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలి. వాతావరణ మార్పులను నిలువరించేందుకు, పర్యావరణాన్ని సంరక్షించేందుకు ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా కృషిచేయాలి. కార్చిచ్చుల వల్ల నాశనమైన అడవులను పునరుద్ధరించడంపై దృష్టి సారించాలి.

వాట్సాప్ పాలనలో విశ్వసనీయత ఎంత?

రాష్ట్రంలో ఇకపై 153 రకాల పౌర సేవలను వాట్సాప్‌లో ఒక క్లిక్ ద్వారా పొందవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెల రోజులుగా ప్రకటనలు చేస్తున్న విషయం విదితమే.

జనన, మరణ, కుల, ఆదాయం, స్థానికత, కరెంటు బిల్లుల చెల్లింపు, మున్సిపల్ పన్నులు, కొళాయి పన్ను తదితరాలతో పాటు భూ వ్యవహారాలకు సంబంధించి ఈసీ, అడంగల్ వంటి వాటికై ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా 153 రకాల పౌర సేవలు వాట్సాప్ ద్వారా పొందవచ్చుని, సెల్‌ఫోన్ ఇప్పుడు చేతిలో ఆయుధమని చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

చంద్రబాబు చెబుతున్నట్టు 153 రకాల సేవలు ప్రభుత్వ కార్యా లయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా ప్రజలకు తేలిగ్గా అందుబాటులోకి వస్తే మంచిదే. అయితే కొన్ని అంశాలను పరిశీ లించాల్సి వుంది. 2024 అక్టోబర్ 22న న్యూఢిల్లీలో జరిగిన ఓ సమావేశంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్, సీనియర్ ఐఏఎస్ అధికారి, పరిశ్రమల శాఖా కార్యదర్శి యువరాజ్, ఆర్టిజిఎస్ సీఈవో దినేష్, మెటా కంపెనీ ఇండియా ఉపాధ్యక్షులు సంధ్యా దేవనాథన్, డైరెక్టర్ రవి గార్గే, పబ్లిక్ పాలసీ డైరెక్టర్ నటాషా లు ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పంద పత్రాలలో ఏముందో ఇప్పటివరకు బయటకు వెల్లడి కాలేదు. ఈ సేవలు రాష్ట్రానికి అందించినందుకు 'మెటా' సంస్థకు ప్రభుత్వం ఎంత మొత్తం చెల్లింపులు చేస్తున్నది? వినియోగదారుల డేటా గోప్యత, సైబర్ భద్రత వంటి విషయాలపై స్పష్టత రాలేదు. గతంలో కేంద్ర ప్రభుత్వ ఉదాసీనత కారణంగా ఆధార్ డేటాను కొన్ని ప్రైవేటు సంస్థలు అమ్మకానికి పెట్టిన విషయం విదితమే. 2018లో జరిగిన ఈ ఆధార్ డేటా లీకేజీ వ్యవహారం దేశాన్ని ఓ కుదుపు కుదిపింది.

ఇప్పటికీ ఆన్‌లైన్ మోసాలు, ప్రజల గోప్యతకు సంబంధించిన అంశాలు పెద్ద ఎత్తున చర్చగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజల సమాచార గోప్యతకు సంబంధించిన వివరాలు కొత్త చిక్కుల్ని తెచ్చి పెడతాయా? అన్న ప్రశ్న టెక్నాలజీ నిపుణులను వేధిస్తున్నది. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న డేటా ప్రైవసీ చట్టం అమలులోకి రాకముందే 'మెటా' లాంటి కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని ఇప్పటికే పలువురు చెబుతున్నారు. గతంలో 'మీ సేవ' పేరిట ఈ గవర్నెన్స్‌ను తీసుకొచ్చిన ప్రభుత్వం దాని ఫలితాలను అంచనా వేయకుండానే, మరో పేరు పెట్టి ఇలాంటి ఒప్పందాలు చేసుకోవడం సమంజసమా? అన్న ప్రశ్న వ్యక్తమవుతున్నది. ఈ తరహా ఒప్పందాలు కూటమి ప్రభుత్వంతో మొదలైనవి కావు. గతం లోను ఇలాంటి ఒప్పందాలు జరిగాయి. 2022 ఫిబ్రవరి 10వ తేదీన డిజిటల్ స్కిల్‌పై వాట్సాప్ ఇండియా నాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది. రాష్ట్రం లోని యువతకు డిజిటల్ టెక్నాలజీ కోర్సుల్లో శిక్షణ ఇవ్వటానికి, వాట్సాప్ ఇండియా ముందుకు వచ్చిందని, రాష్ట్రంలో 15 వేల మంది యువతకు పది రోజులు పాటు శిక్షణ ఇచ్చి వారిలో ఎంపికైన వారికి మైక్రోసాఫ్ట్ కంపెనీ ద్వారా ఏడాది పాటు శిక్షణ ఇస్తామని వాట్సాప్ ఇండియా ఉద్యోగాల ఎంపిక సందర్భంగా సహకారం అందిస్తుందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటన చేసింది. 40 సాఫ్ట్ సర్టిఫికేషన్ కోర్సులను 1.62 లక్షల మందికి అందించనున్నామని 31 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని నాడు ప్రకటించారు. ఆ తరువాత ఆ పథకం ఏమైంది? 1.62 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయా? నేటి వరకు తెలియదు.

ఆ తరువాత 2022 జూన్ 10న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను త్వరితగతిన ప్రజలకు చేరడానికి వాట్సాప్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. వాట్సాప్ కంపెనీ, ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడిందన్న సమాచారం లేదు. వైసీపీకి ఎన్నికల సందర్భంగా కంపెనీ బాగా దోహద పడిందన్నది జనవాక్యం.

అభివృద్ధికి మారుపేరు కౌన్సిలర్ కోటేశ్వరరావు

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే మొదటగా రోడ్ నంబర్ 6 అంబేద్కర్ స్టాచు వెనుక నుండి ప్రస్తుత బస్తీ దావఖానా వరకు ఆరు ఫీట్స్ వేడెల్పుతో కబ్జా కాకుండా %జజ% రోడ్డు వేయించడం జరిగింది.అవుట్ సోర్సింగ్ ద్వారా శానిటేషన్ అనగా రోడ్స్ క్లీనింగ్ గురించి ముగ్గురికి ఉపాధి కల్పించి ప్రతి రోజు శుభ్రం చేసేందుకు సపాయి వర్కర్స్ ను పెట్టించడం జరిగింది.మెయిన్ రోడ్డు వైడింగ్ %మీూా% గారి సహకారం తో 25 ఫీట్స్ వేడెల్పుతో చేయడం జరిగింది. గతంలో కోటేశ్వర్ రావుగారు కౌన్సిలర్ కాకముందు మెయిన్ రోడ్డు బురద మయంగా, గుంతలతో ప్రజలు నానా అవస్థలుపడుతుంటే రోడ్డు పై వరి నాట్లు వేసుకునే మాదిరిగా అతుకుల గతుకుల రోడ్డుతో నడిచి వెళ్ళేటప్పుడు, బైకులపై వెళ్ళేటప్పుఫు చాలా సార్లు కింద పడి గాయాలపాలైన 24 సందర్భాలు చాలా చూచాము. అట్టి రోడ్డును తట్టిఖానా నుండి మజీద్ వరకు 24 ఫీట్స్ వేడెల్పుతో ఒకఫీట్ మందంతో నాన్యమైన %జజ% రోడ్ వేయించడం జరిగింది.మెయిన్ రోడ్డులో చెట్లను నాటించడం జరిగింది ఇవన్నీ మీ కండ్లముందు కనపడే ప్రత్యక్ష సాక్ష్యం మేము ప్రత్యేకంగా చెప్పనవసరం కూడా లేదు. మెయిన్ రోడ్డు తరువాత పెద్దరోడ్డు అంటే రోడ్డు నంబర్ ఆరు బొడ్రాయి దగ్గరనుండి రోడ్ నంబర్ ఒకటి లో ఉన్న రేణుక ఎల్లమ్మ గుడి వరకు %జజ% రోడ్డు వేయించడం జరిగింది. ఆల్మోస్ట్ అన్ని రోడ్లలో %జజ% రోడ్స్ 99% కంప్లీట్ చేయడం జరిగింది. వనస్థలి హిల్స్ రోడ్డులోని ఆర్. కె. నగర్ స్మశాన వాటిక పెద్ద రోడ్డు వరకు కాంపౌండ్ వాల్, ఆర్చ్ కంప్లీట్ చేయడం జరిగింది. గతంలో చిన్నగా ఉన్న ముత్యాలమ్మ గుడి ప్లేస్ ను దాదాపు రెండూవేల రెండువందల యాభై గజాలుగా చేసి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టించడం జరిగింది. గుడిలో వాటర్ కావాలని ఆలోచించి ఆర్. కె. నగర్ సెంటర్ అంబేద్కర్ స్టాచు నుండి నాలుగించుల వాటర్ లైన్ తో దాదాపు ఐదు వేల లీటర్ల వాటర్ సంపు కట్టించి, బతుకమ్మలు వేసే సంపు సపరేటుగా కట్టించి వాటర్ సోర్సింగ్ చేయడం జరిగింది.ఆడపడుచులు ప్రతి సంవత్సరం బతుకమ్మలు ఆడుకుని గుళ్ళదగ్గర నేలమీద వేసుకునే బాధను గమనించి ఇలా సంపు ఏర్పాటు చేయడం జరిగింది. రామాలయము, శివాలయము, ఆంజనేయ స్వామి గుడులు కట్టించాలన్న ఆలోచనతో గుడిప్లేసులో ఉన్న పెద్ద పెద్ద గుండ్లతో బండలతో ఉన్న గుట్టను కంప్రెసర్లతో, %జీజదీ% లతో త్రవ్వించి లేవలింగ్ చేసి అట్టి ప్లేస్ ను ఉపయోగం లోకి తెచ్చి ఫ్యూచర్లో ఎలాంటి దానికైనా వినియోగించుకునే విధమైన స్థలాన్ని మనకు సంపాదించడం జరిగింది. ముత్యాలమ్మ గుడి రామాంజనేయ గుడులు సపరేట్ గా ఉండాలని ఆలోచించి మధ్యలో కూడా కాంపౌడ్ వాల్ కట్టించడం జరిగింది. ముత్యాలమ్మ గుడి స్థలం చాలా డౌన్లో ఉన్నది కాబట్టి అందులో బైట %జీజదీ% లతో బైట త్రవ్వి ట్రక్కులతో దాదాపు వంద ట్రిప్పులకు పైగా పోయించి లేవలింగ్ చేయించి టోటల్ గుడిప్లేసులో రకరకాల చెట్లను పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా కాంపౌండ్ వాల్ లోపల బైట చెట్లను నాటించడం జరిగింది.%మీూా% గారి సహకారంతో తట్టి అన్నారం నా తోటి కౌన్సిలర్స్ ప్రోద్బలం తో తట్టి అన్నారం అంబేద్కర్ స్టాచు నుండి తట్టిఖానా వరకు ఫీట్ల %దీ% రోడ్ వేయించడం జరిగింది.రోడ్ నంబర్ 3 లో డ్రైనేజ్ లైన్, వాటర్ లైన్, %జజ% రోడ్ వేయించడం జరిగింది.గతంలో రేషన్ షాపు కొరకు ఇటు మర్రిపెల్లి అటు తట్టి అన్నారం వరకు నడుచు కుంటూ వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకునేవారు... అట్టి బాధను, ఇబ్బందిని గమనించన కౌన్సిలర్ కోటేశ్వర్ రావుగారు %మీూా% గారి అలాగే సీనియర్ నాయకులు ఆనంతుల వెంకటేశ్వర్ రెడ్డి గారి సహకారంతో సంబంధిత అధికారుల వద్దకు పలుమార్లు వెళ్లి పట్టుపట్టి రేషన్ షాప్ ను మన ఆర్.కె.నగర్ లోనే పెట్టించిన మన కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు గారిని అభినందించక తప్పదు.రెక్కాడితే కానీ డొక్కాడని మన ఆర్.కె.నగర్ ప్రజలు చిన్న చిన్న అనారోగ్య సమస్యలు వస్తే బైట ప్రవేట్ హాస్పిటల్స్ లో వేలకు వేలు ఖర్చు పెట్టుకుని పేదలు నిరుపేదలవుచున్నారని ఆలోచించి గత ప్రభుత్వం,హెల్త్ డిపార్ట్మెంటు సహకారం తో దాదాపు పదమూడు లక్షల ప్రభుత్వ నిధులతో మాజీ %మీూా% మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారితో శంకుస్థాపన అలాగే ప్రారంభోత్సవం తో మన ఆర్.కె.నగర్ బస్తీ దావఖానా ఏర్పాటు చేయించడం జరిగింది. అందులో ఒక %వీదీదీూ% డాక్టర్, ఒక స్టాఫ్ నర్సు, ఒక సపోర్ట్ ఆయా తో ప్రతి నెల అందాజా ఎనబై వేలకు పైగా ప్రభుత్వం ద్వారా జీతాలు ఇస్తూ నడిపించడం జరుగుతుంది. కాబట్టి ప్రజలందరూ వినియోగించుకోండి.బస్తీ దావఖానాను తన హయాంలో పెట్టించిన మన కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు గారి ని ఆశీర్వదించండి. అలాగే మంచినీటి కై అల్లాడిపోయి ప్రతి నెల వేల రూపాయలు ఖర్చుపెట్టి కొనుక్కొని తాగే మన బాధను అర్థం చేసుకుని మన ఆర్.కె.నగర్ ప్రజల కోసం మాజీ %మీూా% మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి,సీనియర్ నాయకులు ఆనంతుల వెంకటేశ్వర్ రెడ్డి గారి, పాశం దామోదర్ గారి సహకారంతో ఎంతో కష్టపడి తిరిగి తిరిగి వాటర్ డిపార్ట్మెంట్ %ూణ% దగ్గరకు %ూజు% దగ్గర కు వెళ్లి వారిని ఆర్.కె.నగర్ రప్పించి వివిధ ప్లేసులు చూపించి అనువైన విశాలమైన ప్రభుత్వ స్థలం తట్టి ఖానా లో రెండువేల గజాల స్థలం కేటాయించి కేవలం మన ఆర్. కె. నగర్ పేద ప్రజల కోసం ఆలోచించి పది లక్షల లీటర్ల వాటర్ ట్యాంకు నిర్మించడం జరిగింది. ఇది మన కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు గారి హయాములో రావడం, ఆర్.కె.నగర్ ప్రజల దాహార్ధి తీర్చిన అన్నగారికి ఎల్లవేళలా రుణపడి ఉంటాము.మనకు ప్రభుత్వ స్థలాలు ఇప్పించిన మన దేవుడైన ఆర్.కృష్ణయ్య గారి పేరు కాపాడడానికి ప్రతి నిలువు పన్నెండు రోడ్లలో పన్నెండు దిమ్మెలు కట్టించి రెండు వైపుల కనిపించే విదంగా, ఆర్.కె.నగర్ అంటే ఆర్.కృష్ణయ్య అని తెలిసే విదంగా దాదాపు పదిహేను వందలకు పైగా గృహాలు, రెండవేలకు పైగా కుటుంబాలు, ఐదువేలకు పైగా ఓటర్స్, పదివేలకు పైగా ప్రజలు నివసిస్తున్న మన జనాభాను దృష్టిలో పెట్టుకుని అడ్రెస్స్ గురించి అడిగితే పాలనా రోడ్డు 6 నంబర్ లో ఉంటానని చెప్పితే ఈజీ గా తెలిసేలా ఆర్. కె. నగర్ మొత్తం రోడ్డు గుర్తింపు దిమ్మెలు కట్టించిన కోటేశ్వర్ రావు గారికి కృతజ్ఞతలు తెలుపుదాం.

ఆర్థిక సాయం అందజేత

ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రామన్నపేట,జనవరి 19
రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన రాపోలు నరేష్ భార్య రమ్య ఇటీవల మృతిచెందారు.మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివ కృష్ణ, రామన్నపేట మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య, దావూనూరి వెంకటేష్,ఏళ్ల సంజీవ రెడ్డి,మండల కార్యదర్శి బెజ్జంకి శివకుమార్ చారి,బిజెపి సీనియర్ నాయకులు రాపోలు స్వామి, జెల్ల లక్ష్మీనారాయణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

దశదినకర్మకు హాజరైన సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

OPPO Reno7 5G

ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రామన్నపేట,జనవరి 19
రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గర్దాసు యాదగిరి, జిల్లాల సుభద్ర మృతిచెందారు.ఆదివారం నాడు స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ పూస బాలమణినర్సయ్య, జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాల కిషన్, గుత్తా నర్సిరెడ్డి,తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, గోదాసు పృథ్వీరాజ్, మందడి గోపాల్ రెడ్డి,పెద్దగోని వెంకటేశ్, మల్లం మల్లయ్య,కేస కిరణ్, పబ్బు మచ్చేందర్,కేస సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన రేషన్ డీలర్ల పరీక్ష

-పరిశీలించిన పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సుధీర్,జేసీ మీనా

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ జనవరి 19ప్రజా స్వేచ్ఛ
జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులకు సంబంధించి ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 21 మండలాల్లో 146 రేషన్ షాపుల ఖాళీలకు గాను 709 మందికి కాకినాడ,పెద్దాపురం డివిజన్లో ఏర్పాటుచేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో 654 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు కాకినాడ డివిజన్ కు సంబంధించి10 మండలాల్లో ఉన్న 96 ఖాళీలకు 584 అభ్యర్థులకు కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పీఆర్ జూనియర్ కళాశాలలో పరీక్ష నిర్వహించగా 535 మంది పరీక్షకు హాజరయ్యారు.ఈ రేషన్ డీలర్ల పరీక్షను రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్,జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబులు పరిశీలించారు.అదేవిధంగా పెద్దాపురం డివిజన్లోని 11 మండలాల్లో 50 రేషన్ డీలర్ల ఖాళీలకు 125 మందికి పెద్దాపురం ఎంఆర్ డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించగా 119 మంది పరీక్షకు హాజరైయారు.ఈ పరీక్షా కేంద్రాన్ని ఆర్డీవో కె శ్రీరమణి తనిఖీ చేసి అభ్యర్థుల హాజరు వివరాలు పరిశీలించారు.

నల్గొండ రైతు మహాధర్నాను జయప్రదం చేయండి

మఠంపల్లి, జనవరి 19, ప్రజా స్వేచ్ఛ
కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పాలనను నిరసిస్తూ నల్గొండ పట్టణంలో ఈ నెల 21జరిగే రైతు మహాధర్నా ను జయప్రదం చేయాలని బి ఆర్ ఎస్ మఠంపల్లి మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమలు కానీ హామీలను ప్రటించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్నివిధాలుగా మోసంచేసిందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్కటీ కూడా అమలు చేయలేదని అన్నారు. ఈనెల 21న నల్గొండ లో క్లాక్ టవర్ సెంటర్ లో జరిగే రైతు మహాధర్నాకు పార్టీ శ్రేణులు తరలి రావాలని ఈ మహా ధర్నా కు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కె టి ఆర్ ముఖ్య అతిధిగా హాజవుతున్నారని అన్నారు.

కుటుంబ వ్యవస్థ ఇక నిలువబడదు. త్వరలోనే కూలిపోతుందని అధ్యయనాలు చెప్పుతున్నాయి...

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

అందుకు గల కారణాలు:

1. అతి తెలివి, గర్వము, డబ్బులు ఉన్నాయనే అహంకారం.
2. చిన్న తప్పులను కూడా భరించలేని అసహనం. ఓర్పు లేకపోవడం.
3. పిల్లలు, పెద్దలు కూర్చొని మనస్ఫూర్తిగా మాట్లాడుకోలేకపోవడం .
4. ఎక్కువ సమయం TV , ఫోన్లు, ఇతర net program లలో మునిగిపోవడం. (ఎక్కడో ఉన్న సినిమా హీరో, హీరోయిన్లు ఏం తిన్నారో, ఏం చేస్తున్నారో చెప్పగలరు కానీ, ఇంట్లో అమ్మ నాన్న ఏం తిన్నారో వాళ్ళు ఏమి చేస్తున్నారో తెలియదు)
5. చిన్న విషయాలకు అలిగి, స్వంత వారితో కూడా దూరంగా ఉండటం.
6. ఎవరో ఒకరి నోటి దురుసుతనం, కోపం వల్ల కుటుంబం అంతా చెదిరిపోవడం.
7. ఆర్థిక విషయాలలో ఇంటి పెద్దల సలహా తీసుకోకపోవడం
8. భార్యాభర్తలు, తలితండ్రులు తరుచు గొడవలు పడుతుండడంతో పిల్లలు పెళ్లి అంటే భయం కలుగుతుంది. పెళ్లి వద్దనుకునే స్థితికి వచ్చేశారు...
9. మనిషికి మరో మనిషంటే గిట్టనితనం... పెత్తనం కోసం పోరాటం. ఒంటరితనం ఇష్టపడుతున్నారు.
10. మధ్యవర్తిత్వం నడిపేవారు లేరు. ఎవరిష్టానికి వారన్నారు. మంచి చెప్పినా నచ్చటం లేదు.
11. కుటుంబ నిర్వహణ అనేది గొప్ప కళ. అది తెలియక పోవడం మరో కారణం.
12. మానవ సంబంధాలు, సున్నితత్వం మరచిపోయి, మొరటు వ్యవహారం వచ్చేసింది. భార్యాభర్తలు కలిసి కుటుంబాన్ని నడపడం మర్చిపోయారు. “నేను”, “నేనే”, “ నేను చెపితే చేయాలి” అనే ధోరణి ప్రబలిపోయింది.
13. social media లో జరిగిందే నిజం, ఇంట్లో జరిగేది ఒక డ్రామా అన్నట్లు ప్రవర్తిస్తున్నారు.
14. ఎవరైనా మరణిస్తే ఒక ఆకర్షణీయమైన message పెట్టేసి చేతులు దులుపుకుంటున్నారు... ఇండ్లకు వెళ్లి పలకరించడం లేదు. మోయడానికి కూడా నలుగురు వచ్చే పరిస్థితి లేదు.
15. ప్రజలంతా ఎవరికి వారే అన్నట్లు, నిర్లిప్తంగా ఉండిపోతున్నారు... ప్రక్కనే గొడవలు అవుతున్నా చూస్తూ వెళుతున్నారు తప్ప, ఆపే ప్రయత్నం చేయని పరిస్థితి. ఇదే పరిస్థితి కొనసాగితే, అతి త్వరలో కుటుంబ వ్యవస్థే కాదు, అసలు మానవ సంబంధాలు కూడా తెగిపోతాయి అనడం అతిశయోక్తి కాదేమో..!

సర్వే జనాః



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తిరుమల శ్రీవారికి చెన్నై భక్తుడి భారీ విరాళం..

-కళ్లు చెదిరే మొత్తం.. ఎంతంటే?

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్
తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు నిత్యం ఎంతో మంది భక్తులు తిరుమల కొండకు వస్తుంటారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు. ఇలా దర్శించుకునే వారిలో కొంతమంది భక్తులు టీటీడీకి విరాళాలు సమర్పించడం తెలిసిన విషయమే. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు, అన్నప్రసాదం ట్రస్టుకు విరాళాలు అందిస్తూ తమ వంతు సాయం చేస్తుంటారు. ఈ క్రమంలోనే టీటీడీకి మరో భారీ విరాళం అందింది. చెన్నైకు చెందిన ఓ భక్తుడు టీటీడీకి రూ. 6 కోట్లు విరాళంగా అందించారు. చెన్నైకి చెందిన వర్ధమాన్ జైన్ అనే భక్తుడు ఆదివారం టీటీడీ ట్రస్టులకు రూ.6 కోట్లు విరాళంగా అందజేశారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఎస్వీబీసీ ఛానెల్ కోసం ఐదు కోట్ల రూపాయలు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు వర్ధమాన్ జైన్ రూ. కోటి రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి వర్ధమాన్ జైన్ విరాళానికి సంబంధించిన డీడీలను అందజేశారు. వర్ధమాన్ జైన్ టీటీడీకి విరాళం అందించడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఈయన విరాళాలు అందించినట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు జనవరి 29 నుంచి కడప జిల్లాలోని దేవుని కడప లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. జనవరి 29 నుండి ఫిబ్రవరి 6 వరకు దేవుని గడప లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. బ్రహ్మోత్సవాలకు జనవరి 28వ తేదీ సాయంత్రం అంకురార్పణ చేయనున్నారు. జనవరి 29వ తేదీ ఉదయం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభవుతాయి. ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం స్వామివారి కల్యాణోత్సవం జరుగనుంది. ఇందులో పాల్గొనాలనుకునే భక్తులు రూ.300 చెల్లించి పాల్గొనవచ్చని టీటీడీ తెలిపింది. అలాగే ఫిబ్రవరి 7వ తేదీ పుష్పయాగం జరుగుతుందని.. భక్తులు పుష్పాలను సమర్పించవచ్చని ఓ ప్రకటనలో తెలిపింది.

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

బిజినెస్

యూఎస్ డాలర్ బలోపేతం..

ఇన్ఫీ టీసీఎస్‌లకు భారీ లాస్..

టాప్-10 సంస్థల్లో ఆరింటి ఎం-క్యాప్ రూ.1.71లక్షల కోట్లు ఆవిరి..!

TATA CONSULTANCY SERVICES
Infosys

గతవారం దేశీయ స్టాక్‌మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1.71,680.42 కోట్లు ఆవిరైంది. ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారీగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 759.58 పాయింట్లు (0.98శాతం), ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 228.3 పాయింట్లు (0.97 శాతం) నష్టంతో ముగిశాయి. బీఎస్ఈ-10 సంస్థల్లో ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసె (టీసీఎస్), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ పతనమైంది. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లాభ పడ్డాయి. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,948.4 కోట్ల నుంచి రూ.7,53,678.38 కోట్లకు పతనమైంది. ఇన్ఫోసిస్ డిసెంబర్ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు వెల్లడించిన తర్వాత శుక్రవారం ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇన్ఫోసిస్ షేర్లు దాదాపు ఆరు శాతం నష్టపోయాయి. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.50,598.95 కోట్లు పతనమై రూ.14,92,714.37 కోట్లకు చేరుకుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.20,605.92 కోట్లు కోల్పోయి రూ.5,53,152.52 కోట్లతో సరిపెట్టుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,005.84 కోట్ల నష్టంతో రూ.8,65,495.17 కోట్లకు పడిపోయింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.15,640.8 కోట్ల నష్టంతో రూ.12,51,799.81 కోట్లకు చేరుకుంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.5,880.51 కోట్లు కోల్పోయి రూ.5,50,702.93 కోట్లకు పరిమితమైంది.

భారత్ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.44,396 కోట్ల ఉపసంహరణ..!

మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఇండియా మేనేజర్ రీసెర్చ్- అసోసియేట్ డైరెక్టర్ హిమాన్షు శ్రీవాత్సవ స్పందిస్తూ 'ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కొనసాగుతున్నా కొద్దీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరిస్తూనే ఉంటారు. ఆర్థిక వృద్ధిరేటుపై అనిశ్చితి, బలహీన ఆర్థిక ఫలితాలు దీనికి దోహద పడతాయి' అని వ్యాఖ్యానించారు. ఈ నెల 17 వరకూ ఎఫ్‌పీఐలు రూ.44,396 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెల రెండో తేదీ మినహా ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో షేర్లు విక్రయిస్తూనే ఉన్నారు జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్‌వెస్ట్‌మెంట్ స్ట్రాటర్జిస్ వీకే విజయకుమార్ మాట్లాడుతూ 'అమెరికా డాలర్ బలోపేతం కావడం, యూఎస్ బాండ్ల విలువ పెరగడం వల్ల ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో వాటాలను విక్రయించడానికి కారణం. యూఎస్ డాలర్ ఇండెక్స్ 109 ఎగువన, పదేండ్ల గడువు గల యూఎస్ బాండ్ల విలువ 4.6 శాతం వృద్ధి చెందడం వల్లే భారత్ వంటి అత్యంత ఖర్చుతో కూడుకున్న మార్కెట్ నుంచి ఎఫ్‌పీఐలు వాటాలను ఉపసంహరించడానికి కారణం' అని చెప్పారు. యూఎస్ బాండ్లు ఆకర్షణీయంగా ఉండటంతో డెట్ మార్కెట్ నుంచి కూడా ఎఫ్‌పీఐలు నిధులు ఉపసంహరిస్తున్నారు. డెట్ మార్కెట్లో సాధారణ పరిమితి రూ.6,176 కోట్ల నుంచి ఎఫ్‌పీఐలు రూ. 4,848 కోట్లు ఉపసంహరించారు. దేశీయంగా వినియోగం వృద్ధి చెందడంతోపాటు మౌలిక వసతుల ప్రాజెక్టులపై పెరుగుతున్న పెట్టుబడులు, జీడీపీ వృద్ధి, కార్పొరేట్ త్రైమాసిక ఆర్థిక ఫలితాల్లో వృద్ధి ఉంటే దేశీయ మార్కెట్లోకి ఎఫ్‌పీఐ పెట్టుబడులు వస్తాయని వాటర్ ఫీల్డ్ అడ్వైజర్స్ లిస్టెడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సీనియర్ డైరెక్టర్ విపుల్ భోవర్ అంచనా వేశారు. విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో పెట్టుబడులపై ఆచితూచి స్పందించే వైఖరి అనుసరిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ కేవలం రూ.427 కోట్ల విదేశీ పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. గతేడాది రూ.1.71లక్షల కోట్ల ఎఫ్‌పీఐ పెట్టుబడులు వచ్చాయి. అమెరికా, బ్రిటన్, ఈయూ వంటి కేంద్రీయ బ్యాంకులు వడ్డీరేట్లు పెంచిన 2022లో దేశీయ మార్కెట్ల నుంచి రూ.1.21లక్షల కోట్ల పెట్టుబడులను ఎఫ్‌పీఐలు ఉపసంహరించారు.

ప్రపంచంలో తొలి సీఎన్‌జీ స్కూటర్

ప్రపంచంలో తొలి సీఎన్‌జీ స్కూటర్ అందుబాటులోకి రాబోతున్నది. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టీవీఎస్..జూపిటర్ సీఎన్‌జీ మాడల్‌ను ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించింది.జూపిటర్ 125 సీఎన్‌జీ పేరుతో పిలవబడే ఈ స్కూటర్ కిలో సీఎన్‌జీకి 84 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. సీఎన్‌జీ ట్యాంక్‌తోపాటు రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంక్‌తో ఈ స్కూటర్‌ను తీర్చిదిద్దింది. 124.8 సీసీ సామర్థ్యంతో రూపొందించిన ఈ స్కూటర్ గంటకు 80 కిలోమీటర్లు వేగంతో దూసుకుపోనున్నది.

కర్నాటక పాంచ్ పటాకా

స్పోర్ట్స్

-ఐదోసారి విజయ్ హజారే ట్రోఫీ కైవసం
-ఫైనల్లో విదర్భపై అద్భుత విజయం

CHAMPIONS 2024-25
IDFC FIRST Bank

విజయ్ హజారే వన్డే టోర్నీని కర్నాటక రికార్డు స్థాయిలో ఐదోసారి కైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో కర్నాటక 36 పరుగుల తేడాతో విదర్భపై అద్భుత విజయం సాధించింది. కర్నాటక నిర్దేశించిన 349 పరుగుల లక్ష్యఛేదనలో విదర్భ 48.2 ఓవర్లలో 312 పరుగులకు పరిమితమైంది. ఓపెనర్ ధృవ్‌షోరె(110) హ్యాట్రి క్ సెంచరీతో కదంతొక్కగా, సూపర్‌ఫామ్‌లో ఉన్న కెప్టెన్ కరణ్‌నాయర్(27) ఫైనల్లో నిరాశపరిచాడు.కౌశిక్(3/47), ప్రసిద్ధ్ కృష్ణ(3/84), అభిలాష్(3/58) ధాటికి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన విదర్భ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ఆఖర్లో హర్ష్‌దూబే(63) రాణించినా జట్టును గెలిపించలేకపోయాడు. తొలుత స్మరణ్(101) సెంచరీతో కర్నాటక 50 ఓవర్లలో 348/6 స్కోరు చేసింది. క్రిష్ణన్(78), మనోహర్(79) అర్ధసెంచరీలతో కదంతొక్కా రు. స్మరణ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', కరణ్‌నాయర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' దక్కాయి.

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేది 2023 ప్రపంచకప్ జట్టే..!

మారింది నలుగురు ప్లేయర్స్ మాత్రమే సుమీ..!

ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ శనివారం ముంబయిలో 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. అయితే, ఇందులో పెద్దగా మార్పులేమీ కనిపించలేదు. దాదాపు 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొన్న జట్టు సభ్యులే ఉన్నారు. కొత్తగా నలుగురి ఆటగాళ్లను తప్పించి.. వారి స్థానంలో మరో నలుగురికి స్థానం కల్పించింది. ఈ నలుగురిలో ఇద్దరు కొత్తగా ఐసీసీ వన్డే టోర్నీలో ఆడనున్నారు.

2023 ODI ప్రపంచ కప్ Vs 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు

VIRAT
18
DREAM11
INDIA
JADEJA
8

ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికైన జట్టులో వన్డే ప్రపంచ కప్ జట్టులో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, రవీంద్ర జడేజా ఉన్నారు. కొత్తగా వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ చేరారు. ఈ నలుగురికి ఇదే తొలి చాంపియన్స్ ట్రోఫీ కావడం విశేషం. అయితే, అర్ష్‌దీప్, పంత్ ఇంతకు ముందు ఐసీసీ టోర్నీల్లో ఆడిన అనుభవం ఉంది. కానీ, యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే మొదటి ఐసీసీ టోర్నీ. 2023 వన్డే ప్రపంచ కప్ జట్టులో, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ స్థానాల్లో ఈ నలుగురికి చోటు దక్కింది. హార్దిక్ గాయం కారణంగా దూరం కాగా.. శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం వచ్చింది.

వరుసగా మూడోసారి..

కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా మూడో చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్నారు. 2013లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. ఆ జట్టులోనే ఈ ముగ్గురు సైతం ఉన్నారు. టీమిండియా 2017లోనూ చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరిన జట్టులోనూ ముగ్గురు ఉన్నారు. తాజాగా ఈ ఏడాది జరుగనున్న ఐసీసీ ఈవెంట్‌లోనూ ఆడనున్నారు. వీరితో పాటు ప్రస్తుత జట్టులో చాంపియన్స్ ట్రోఫీ ఆడిన అనుభవం ఉన్న ఏకైక ఆటగాడు హార్దిక్ పాండ్యా మాత్రమే. హార్దిక్ 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టులో ఉన్నాడు. మిగతా 11 మంది ఆటగాళ్లు తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీ ఆడబోతున్నారు.

ఖో ప్రపంచకప్ విజేత భారత్.

KHO KHO WORLD CUP INDIA 2025
KHO KHO WORLD CUP

ఖోఖో పురుషుల ప్రపంచకప్ విజేతగా భారత్ నిలిచింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నేపాల్‌ను భారత జట్టు మట్టికరిపించింది. ఖోఖో ప్రపంచకప్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి కాగా.. భారత్ తొలి ప్రపంచకప్‌లోనే విజయం సాధించింది. నేపాల్‌పై 54-36 తేడాతో భారత జట్టు గెలుపొందింది. తొలి టర్న్‌లో 26-0 ఆధిక్యంలో నిలిచింది. టర్న్2లో నేపాల్ పుంజుకొని 18 పాయింట్లు సాధించింది. ఇక టర్న్-3లో ముగిసే వరకు భారత్ 54-36 పాయింట్ల తేడాతో భారత్ విజయం సాధించింది. అంతకు ముందు జరిగిన మహిళల ఫైనల్‌లో నేపాల్‌పై భారత జట్టును గెలుపొందింది.ఫైనల్‌లో భారత్ 78-40 తేడాతో నేపాల్‌ను ఓడించింది. తుది పోరు టర్న్1లో భారత్ దూకుడుగా ఆడింది. దాంతో 34-0 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత నేపాల్ సైతం పుంజుకుంది. దాంతో స్కోర్ 34-24కి చేరింది. మూడో టర్న్‌లో భారత్ మళ్లీ విజృంభించి ఆధిక్యాన్ని 49కి పెంచుకుంది. చివరి టర్న్‌లో 16 పాయింట్లు సాధించగా.. 38 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ఇక జాతీయ ఖోఖో జట్లకు ఒడిశా స్పాన్సర్‌గా వ్యవహరించింది. భారత ఖోఖో జట్లు విజయం ప్రపంచకప్ గెలువడంతో ఒడిశాలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మూడేళ్ల స్పాన్సర్‌షిప్‌లో భాగంగా ఒడిశా రూ.5కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. 2025 నుంచి డిసెంబర్ 2027 వరకు స్పాన్సర్‌షిప్ కాలంలో రూ.15కోట్ల ప్యాకేజీని అందించనున్నది.

15
ఏళ్లకే టాప్ హీరోయిన్..

త్వరగా పెరిగేందుకు హార్మోన్ ఇంజెక్షన్స్ తీసుకుందంటూ రూమర్స్

ఒకప్పుడు టాప్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన ఈ ముద్దుగుమ్మ.. ఇటీవలే కుర్రాళ్ల గుండెలకు గాయం చేసింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పెళ్లిపీటలెక్కింది. తెలుగులో ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ బిజీగా మారిపోయింది. ఏళ్లకే కథానాయికగా సినీరంగ ప్రవేశం చేసిన ఈ చిన్నది తెలుగు, హిందీ భాషలలో అనేక చిత్రాల్లో నటించింది. అయితే త్వరగా హైట్ పెరిగేందుకు ఆమె హర్మోన్ ఇంజెక్షన్స్ తీసుకుందంటూ రూమర్స్ వినిపించాయి. తాజాగా వాటిపై క్లారిటీ ఇచ్చింది.ఆ హీరోయిన్ మరెవరో కాదు. టాలీవుడ్ ముద్దుగుమ్మ హాన్సిక మోత్వానీ. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన దేశముదురు సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీలో వరుస సినిమాలు చేసింది.చేతినిండా సినిమాలతో ఇండస్ట్రీలో రాణిస్తున్న సమయంలోనే ముంబయికి చెందిన వ్యాపారవేత్త సోహైల్ కతూరియాతో వివాహం జరిగింది. హన్సిక త్వరగా ఎదగడానికి ఇంజెక్షన్స్ వాడారు అంటూ రూమర్స్ వినిపించాయిగతంలో వీటిపై స్పందించిన హాన్సిక.. ఆ వార్తలలో ఎలాంటి నిజం లేదని.. హీరోయిన్ కావడం వల్ల విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కోన్నట్లు తెలిపింది. 21 ఏళ్ల వయసు ఉన్నప్పుడే అలాంటి పనికిరాని వార్తలు రాశారని తెలిపింది.

హత్య
TRAILER

వై.ఎస్ వివేకానంద రెడ్డి మర్డర్‌పై మూవీ..
'హత్య' ట్రైలర్ చూశారా.!

దివంగత నాయకుడు, మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి మర్డర్‌కి సంబంధించి ఓ చిత్రం రాబోతుంది. ఇప్పటికే వైఎస్ వివేకానంద రెడ్డి జీవిత కథ ఆధారంగా వివేకం అనే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన హత్యకు సంబంధించి వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు మేకర్స్. హత్య అంటూ రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. వైఎస్ వివేకా రాజకీయ, కుటుంబ నేపథ్యం, ఆయన హత్యకు ముందు వెనుక జరిగిన పరిణామాలతో ఈ చిత్రం తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. కాగా ఈ సినిమాను జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.శ్రీవిద్య బసవ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నాడు. ధన్య బాలకృష్ణ రవి వర్మ, పూజా రామచంద్రన్, బిందు చంద్రమౌళి, శ్రీకాంత్ అయ్యంగార్, రఘునాథ్ రాజు, శివాజీ రాజా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది
- మీనాక్షి చౌదరి

నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్.అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

స్టన్నింగ్‌గా భైరవం టీజర్ అప్‌డేట్ లుక్

ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ భైరవం . బెల్లంకొండ శ్రీనివాస్ , నారా రోహిత్ మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. అదితీశంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. భైరవం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. తాజాగా టీజర్ అప్‌డేట్ పోస్టర్ వదిలారు.భైరవం టీజర్‌ను జనవరి 20న అమీర్‌పేట్‌లోని ఏఏఏ సినిమాస్‌లో లాంచ్ చేయబోతున్నట్టు ప్రకటిస్తూ.. కొత్త లుక్ విడుదల చేశారు. మనోజ్, బెల్లంకొండ, నారా రోహిత్ ఒకే ఫార్మాట్‌లో సీరియస్ లుక్‌లో కనిపిస్తూ టీజర్‌పై అంచనాలు అమాంతం పెంచేస్తున్నారు. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న భైరవంలో మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన లుక్స్, తాజా పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

రూటు మార్చేసిన వరుణ్ తేజ్..
వీటీ 15 ఫస్ట్ లుక్‌తో టార్గెట్ ఫిక్స్

టాలీవుడ్‌లో సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకడు వరుణ్ తేజ్ . ఇటీవలే కరుణకుమార్ దర్శకత్వంలో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కిన మట్కా బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ తాజాగా వీటీ15 సినిమాను ప్రకటించేశాడు. వరుణ్ తేజ్‌కు పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ వీటీ15 సినిమా ఫస్ట్ లుక్ షేర్ చేశారు.డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుంది. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని ఫస్ట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. వేట హాస్యాస్పదంగా మారితే అంటూ క్యాప్షన్ కూడా పోస్టర్‌లో చూడొచ్చు. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా ఉండబోతుందని తాజా లుక్‌తో క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. ఈ చిత్రానికి మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మేర్లపాక. ఈ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలతోపాటు క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. నటీనటులు, షూటింగ్, రిలీజ్ అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నారు మేకర్స్. హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు మూవీ లవర్స్‌లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. మరి వరుణ్ తేజ్ ఈసారైనా హిట్టు కొడతాడా..? అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com
cell 9381910611, 79892 89492